యంత్ర సాగు.. బహుబాగు

- యంత్ర సాగుపై మొగ్గుచూపుతున్న రైతులు
- వరి నాట్ల యంత్రాలతో సమయం, ఖర్చు ఆదా
- కూలీల కొరతకు పరిష్కారం


హాలియాలో రైతు పొలంలో నాటు వేస్తున్న వరినాటే యంత్రం

హాలియా : మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను దృష్టి లో ఉంచుకుని సులభరీతిలో వ్యవసాయం చేసేం దుకు సాగర్ ఆయకట్టులోని రైతాంగం ప్రత్యామ్నా యంగా రబీ సీజన్‌లో సాగు చేసేందుకు యంత్రాల వైపు దృష్టి సారిస్తున్నారు. రు. నాగార్జున సాగర్ నియోజక వర్గంలోని ఆయకట్టు ప్రాంతంలో ప్రస్తుతం రబీ సీజన్‌లో ఆధునిక యంత్రాలతో నాటు వేసేందుకు రైతాంగం సిద్ధమవుతున్నారు. వ్యవసాయ రంగంలోకి వచ్చిన ఈ యంత్రాల ప్రవే శంతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుంది. దీం తో ఇప్పటికే నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోని రైతులు ఖరీఫ్, రబీ సీజన్‌లో యంత్రాలతోనే వ్యవ సాయ పనులు చేపడుతున్నారు. దాంతో అధిక దిగుబడితో పాటు ఖర్చులు కూడా తగ్గుతుండడం తో రైతులు ఎక్కువగా ఆధునిక యంత్రాల వైపు మొగ్గుచూపుతున్నారు. వ్యవసాయ రంగంలో పం ట పండించేందుకు అయ్యే ఖర్చును తగ్గించి, ఉత్ప త్తిని, ఉత్పాదకతను పెంచి అధిక లాభాలు పొం దాలంటే రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటించడం తప్పనిసరి అయ్యింది. కొయ్య నాగళ్ల స్థానంలో ట్రాక్టర్లు వచ్చిన కొద్దికాలానికే పంటనూ ర్పిడికి ఉపయోగించే హార్వెస్టర్లు వచ్చాయి. ఇలా ఒక్కటేమిటి ఆధునాతన వ్యవసాయ పరికరాలైన వరి నాటే యంత్రం, కలుపు తీసే యంత్రం, కోత కోసే యంత్రాల ద్వారా సమయాన్ని ఆదా చేసి సకాలంలో వ్యవసాయ పనులను తక్కువ ఖర్చుతో పంటలపై నికర ఆదాయాన్ని పొందుతున్నారు. కేరళ, తమిళనాడు, పంజాబ్ రాష్ట్రాలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన వరినాటే యంత్రా లు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ప్రస్తుతం మన ప్రాం తంమైన ఆయకట్టులోని రైతులు కూలీల కొరతను అధిగ మించేందుకు ప్రతిఫలంగా వరి నాటే యం త్రాలను ఉపయోగిస్తున్నారు.


ట్రేలలో పెరిగిన వరి నారును తీసుకెళ్తున్న కూలీలు

వేగంగా పని పూర్తి..
వరినాటే యంత్రం, కలుపు తీసే యంత్రం, కోత కోసే యంత్రాలను వాడుకుంటే పనులు త్వరగా పూర్తవుతాయి. కూలీలతో పనిచేయిస్తే పనిలో ఆల స్యం చోటు చేసుకొని అదునుగా నాట్లు పడకపో వడం లాంటి ఇబ్బందులు ఎదురవుతాయి. కానీ ఈ యంత్రాల సహాయంతో సకాలంలో నాట్లు వేసు కోవడం వల్ల రైతులు అధిక లాభాలను పొందే అవ కాశం ఉంది. ఇప్పటికే ఆయకట్టు ప్రాంతాల్లోని పలు గ్రామాల రైతులు వరి నాటే యంత్రాలతోనే రబీ సీజన్‌లో నాట్లు వేసేందుకు మొగ్గుచూపుతున్నారు.

సాగు ఖర్చు ఆదా అవుతోంది



యంత్రాలతో పంటను కోత కోయడం, నాటు వేయించడం వల్ల రైతులకు సాగు ఖర్చు ఆదా అవుతోంది. పంట పొలాలను, కోత కోయించాలన్న, నాటు వేయించాలన్న ప్రస్తుతం కూలీల కొరత రైతులను వేధిస్తుంది. కూలీల కొరతను అధిక మించేందుకు యంత్రాల వైపు రైతులు మొగ్గ చూపుతున్నారు. ఒక ఎకరం పొలంలో యంత్రంతో నాటు వేస్తే రూ. 4400 ఖర్చు అవుతోంది. అదే కూలీలతో నాటు వేయిస్తే రూ. 6500 ఖర్చు వస్తుంది. యంత్రం తో నాటు వల్ల రూ. 1900లు ఆదా కావడంతో పాటు సమయం, ఖర్చు తగ్గుతుంది.

–అనుముల శ్రీనివాస్‌రెడ్డి, రైతు, త్రిపురారం

అయ్యప్ప నియమం.. ఆరోగ్య జీవనం

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : అయ్యప్ప నియమం ఆరోగ్య జీవనం అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని రెడ్డికాలనీలో గల పులిమేడు ఆశ్రమంలో ఆశ్రమం ప్రధాన గురుస్వామి దేశిడి శేఖర్‌రెడ్డి వేదమంత్రోత్సావాల మధ్య జరిగే అయ్యప్ప మహా పూజకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాజరై స్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనం తరం 20వ వార్డు కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యం లో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లతో పాటు ఇంటింటికి తిరుపతి లడ్డూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యకమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, డీసీసీ కార్యద ర్శి చిలుకూరి బాలు, నాయకులు గోదాల జానకి రాంరెడ్డి, గొట్టి ముక్కల లక్ష్మణ్, గురుస్వాములు యాదిరెడ్డి, దప్పు శ్రీనివాస్, తాళ్ల వెంకట్‌రెడ్డి, కుప్పాల శ్రీనివాస్‌రావు, పాలడుగు రంగారావు, యోర్నెని రామారావు, ఆంజనేయులు, రాజా, శ్యాం సుందర్‌రెడ్డి, కొండల్ తదితరులున్నారు.


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు
మిర్యాలగూడ పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ క్యాంపులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న ఆధ్వర్యంలో నాయకు లు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా చీఫ్ వైస్ ప్రెసిడెంట్ పెరిక వెంకటేశ్వర్లు, నాయకులు గోపిశెట్టి ఆంజనేయులు, రాములు తదితర లున్నారు.

పేదలకు అండగా నిలవాలి
మిర్యాలగూడ: పేదలకు రెడ్డి సంక్షేమ సంఘం అండ గా నిలవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని రెడ్డి సంక్షేమ సంఘం భవ నంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసి రెడ్డి సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్ర మంలో కౌన్సిలర్లు శాగ జయలక్ష్మీజలంధర్‌రెడ్డి, వం గాల నిరంజన్‌రెడ్డి, నాయకులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, కంచర్ల అనంతరెడ్డి, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, పాపా చెన్నారెడ్డి, పాశం నరసిం హారెడ్డి, మన్నెం బుచ్చిరెడ్డి, నామిరెడ్డి నరేందర్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఎర్రమాద వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి


ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

క్లుప్తంగా

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని దేవర కొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ బుధ వారం హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించాలని కో రారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు,రహదారు లు,పురోగతిలో ఉన్న పలు అభివృద్ధి పనులు.. వాటికి అవసరమైన నిధుల గురించి ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

భద్రత మాసంలో భాగస్వాములు చేయాలి


మాట్లాడుతున్న ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్

మిర్యాలగూడ టౌన్ : భద్రత మాసంలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయాలని మిర్యాల గూడ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్టీసి డిపో లో జరిగిన జాతీయ రోడ్డు భద్రత ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్ర మంలో పాల్గొని మాట్లాడారు. ఆర్టీసీ డ్రైవర్లు బస్సులను నడిపే సమయంలో సెల్‌ఫోన్లు మాట్లాడుకుంటూ డ్రైవింగ్ చేయవద్దన్నారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటిం చాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనే జర్ రాంమోహన్‌రెడ్డి, ఆర్టీసీ సీఐ భార తీబాయి, ఎంఎఫ్ యాదగిరిలతో పాటు సిబ్బంది, ఉద్యోగులు తదితరులున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న యూత్ సభ్యులు

డిండి: మండల పరిధిలోని సింగరాజుపల్లి గ్రామంలో యంగ్ డైనమిక్ ఫ్రెండ్స్ యూత్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూత్ అధ్య క్షుడు అల్లాజి, వెంకటేష్, రమేష్, సత్య నారాయణ, అనిల్, రామస్వామి పాల్గొన్నారు.

టైం స్కూల్‌లో..
హాలియా : పట్టణంలోని టైం స్కూల్ ఆధ్వ ర్యంలో రూపొందిన నూతన సంవత్సర కేలం డర్‌ను బుధవారం హాలియా సీఐ జనర్దన్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన విద్యార్థు లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మంద నరేందర్‌రెడ్డి, ప్రిన్స్ పాల్ కత్తి కోటిరెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ


నివాళులర్పిస్తున్న రంజిత్ యాదవ్

హాలియా : అనుముల మండలంలోని మధా రిగూడెం గ్రామానికి చెందిన రిక్కల వాసుదే వారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మంగళ వారం మృతి చెందాడు. విషయం తెలుసు కున్న బీజేపీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ బుధవారం బాధిత కుటుంబ సభ్యు లను పరామర్శించారు. రిక్కల వాసుదేవారెడ్డి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చలమల వెంకట్‌రెడ్డి, నాయకులు బెడుదూరి వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, రాజశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

ఏఎమ్మార్పీ డివిజన్ ఈఈగా శక్రునాయక్

గుర్రంపోడు : ఏఎమ్మార్పీ డివిజన్ ఈఈగా శక్రునాయక్ నియమితులయ్యారు. ఈయన వనపర్తి జిల్లా పెబ్బేరు నీటిపారుదల శాఖ డివి జన్ కార్యాలయం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఈఈ ఆనంద రావు పెబ్బేరుకు బదిలీ అయ్యారు. ఒకటి , రెం డు రోజుల్లో నూతన ఈఈ బాధ్యతలు స్వీక రిస్తారని కార్యాలయ వర్గాలు తెలిపాయి.

ఆర్టీసీ బస్సు ఢీకొని గాయాలు

చింతపల్లి: బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో గాయపడ్డాడు. ఈ ఘటన చింత పల్లి మండలం రాజానాయక్ తండా వద్ద జరిగింది. బుధవారం ఎస్ఐ యాదయ్య తెలి పిన వివరాల ప్రకారం.. చందంపేట మండ లం పోలేపల్లి పంచాయతీ పరిధి వెంకట నాయకులు తండాకు చెందిన సభావత్ జ్ఞాని మండలంలోని రాజానాయక్ తండా వద్ద గల కాటన్ మిల్లులో పనిచేస్తున్నాడు. డిసెంబర్ 30న విధులు ముగించుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా.. రాజానాయక్ తండా వద్ద ఎదురు గా వస్తున్న దేవరకొండ డిపో ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయప డిన జ్ఞానిని చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యు లు హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బుధవారం జ్ఞాని భార్య సభా వాత్ సోని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

మిర్యాలగూడ అర్బన్ : హక్కుల సాధనకు కార్మికు లు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బీకార్ మల్లేష్ అన్నారు. బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో మిర్యాలగూడ రైస్ మిల్లు లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవ త్సర వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్య క్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రైతు సంఘం సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, యూనియన్ అధ్యక్షుడు నర్సింహ్మ, ప్రధాన కార్యద ర్శి దోరేపల్లి శ్రీనివాస్, బాబురావు, గోవింద్ గౌడ్, సైదులు, వేణు, నర్సింహ్మ, హనుమంతరావు, నగే ష్, రాజు, గోపి, లక్ష్మయ్య తదితరులున్నారు.


కేక్ తినిపిస్తున్న నాయకులు

భక్తి శ్రద్ధలతో అష్టమ వార్షికోత్సవం

డిండి: మండల కేంద్రంలోని శ్రీ హరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయ అష్టమ వార్షికోత్సవం భక్తి శ్రద్ధలతో బుధవారం ప్రారంభమైంది. ఈ సం దర్భంగా విఘ్నేశ్వర పూజ, గోపూజ, నవగ్రహ అష్ట దిక్పాలక , పంచలోక పాలక మంటపారాధన, అం కురారోపణం, అఖండ దీపారాదన. లక్ష్మీ గణపతి, సుబ్రమణ్యస్వామి, అయ్యప్ప స్వామి, నవగ్రహ దేవతా సహిత సకల దేవత హోమం గణపతి, సుబ్రమణ్య స్వామిలకు అష్టోత్తర శతనామార్చన, అయ్యప్ప స్వామికి పంచామృతం, పుష్పాలలతో మహాభిషేకం తదితర వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గురు స్వాములు శ్రీపతిరావు, మల్లేష్, ఏటి.కృష్ణ, రమేష్, శ్రీను, వెం కటయ్య, మధు, రాంబాబు, రాజు, రాఘవేంద్ర, ప్రవీణ్‌రెడ్డి, గణేష్, మహేష్ పాల్గొన్నారు.


అయ్యప్ప స్వామికి అభిషేకం చేస్తున్న భక్తులు

నీలగిరిలో కాషాయ జెండా ఎగరడం ఖాయం


పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నీలగిరి మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని వెంకటరమణ కాలనీలో వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు సమక్షంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల నుంచి సుమారు 200 మందికిపై గా బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే త్వర గా అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అమలుచేయడంలో విఫలమైందని విమర్శించారు. బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కో కన్వీనర్ పిల్లి రామ రాజుయాదవ్, పొతెపాక సాంబయ్య, లకడాపురం వెంకటేశ్వర్లు, మిర్యాల వెంకటేశం, నాగరాజు, భాస్కర్ పాల్గొన్నారు. పార్టీలో చేరినవారిలో ఈర్ల సైదులు, మునుపటి కిరణ్, నాంపల్లి రమేష్, ఉం గరం సాయి, మునుపటి నగేష్, నాంపల్లి ముత్తయ్య, అర్జున్, రజినీకాంత్, కృష్ణ, రాములు, రేణుక, పద్మా, చంద్రారెడ్డి, రాణి కళ్యాణి, ఈశ్వరి, అమృతమ్మ, రవీందర్, రఘు, వంశీ, రమేష్, విజయ్ కుమార్, రాజు, వేణు విగ్నేష్, శ్రీకాంత్, మధులు ఉన్నారు.

కార్యకర్తలు ప్రజలతో మమేకం కావాలి

నల్లగొండ టూటౌన్: కార్యకర్తలు ప్రజలతో మమేకం కావాలని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కం చర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండ లోని వీటీకాలనీ క్యాంపు కార్యాలయంలో ఉద్యమ నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనం తరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేదని, ఇక భవిష్యత్ తమదే అన్నారు. ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు మాజీ మంత్రి కేటీఆర్, ఇతర బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు సమష్టిగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కటికం సత్తయ్యగౌడ్, చీర పంకజ్‌యాదవ్, బొర్ర సుధాకర్, జి.వెంకటేశ్వర్లు, మునగాల నారాయ ణరావు, సిరిగిరి వెంకట్‌రెడ్డి, మాలె శరణ్యారెడ్డి, రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, సిం గం రాంమోహన్, మైనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల

ఎమ్మెల్సీకి మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి పరామర్శ


భాగ్యమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

వేములపల్లి: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తల్లి భాగ్యమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. మాడ్గులపల్లి మండలం చర్లగూడెం లో బుధవారం నిర్వహించిన భాగ్యమ్మ దశదిన కర్మకు మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ నర్సిరె డ్డిని, కుటుంబసభ్యులను పరామర్శించారు. వారి వెంట జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్య క్షుడు పాలుట్ల బాబయ్య, పోకల రాజు, మాజీ సర్పంచ్ వెంకటాచారి, అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి, వివేక్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


చింతపల్లి : వెంకటేశ్వర్‌నగర్‌లో పూజలు చేస్తున్న భక్తులు


హాలియా : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా : అనుముల మండలంతో పాటు హాలియా మున్సిపాలిటీ పట్టణంలో నూతన సంవ త్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకు న్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీ పట్టణంలో ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు పలు దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ ఇళ్లలో కేక్ లు కట్ చేసి విందు వినోదాల్లో మునిగితేలారు. కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తిరుమలగిరి(సా గర్) మండలంలోని శ్రీరాంపల్లి గ్రామంలో సమృ ద్ధి జీవన ప్రార్థన మందిరంలో బుధవారం నూతన సంవత్సర వేడులను ఘనంగా జరుపుకు న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి కేక్ కట్ చేసి మాట్లా డారు. సమృద్ధి జానా ప్రార్థన మందిరం దైవ సేవ కులు సిర్ర శ్యాం బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్య క్రమంలో వైస్ చైర్మన్ చంద్రశేఖర్ యాదవ్, ఉడు తూరు శ్యాం సుందర్‌రెడ్డి, శాగం ఈశ్వరమ్మ, దయానంద్, శాగం శంకర్‌రెడ్డి, ఎలియాస్ డేవిడ్, నరేష్ ఉన్నారు.

చింతపల్లి: మండల కేంద్రంతో పాటు మండలం లోని గ్రామాలలో బుధవారం నూతన సంవత్సరం 2025 వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నా రు.నూతన సంవత్సరం సందర్భంగా మండల కేం ద్రంలోని సాయిబాబా దేవాలయంలో అయ్యప్ప మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు.మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్ వేంకటేశ్వర స్వామి దేవాలయంతో పాటు సంతోష్ మాత దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.

త్రిపురారం : నిడమనూరు, త్రిపురారం మండ లాల వ్యాప్తంగా గ్రామాల్లో మంగళవారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను వైభవంగా జరుపు కున్నారు. బాణసంచా కాల్చుతూ యువత కేరింత లతో 2024ను వీడ్కోలు పలికి 2025కు స్వాగతం పలికారు. బుధవారం తెల్లవారే జామునుంచే మహిళలు ఇళ్ల ముందు ముగ్గులు వేశారు.

దేవరకొండ: నూతన సంవత్సర వేడుకలను బుధ వారం దేవరకొండలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాలకు భక్తులు వేకువజామునే పెద్ద ఎత్తున బారులు తీరారు.మహిళలు ఇళ్ల ముందు రంగురంగుల రంగ వల్లులను తీర్చిదిద్దారు. వేడుకల్లో ఎలాంటి ఘటన లు చోటు చేసుకోకుండా దేవరకొండ పోలీసులు మంగళవారం రాత్రి పట్టణంలోని ప్రధాన రహ దారులపై పెట్రోలింగ్ నిర్వహించారు.


త్రిపురారం : ముగ్గులు వేస్తున్న మహిళ


దేవరకొండ : కాలనీల్లో చిన్నారుల కేరింతలు


హాలియా : కేక్ కట్ చేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

శిథిలావస్థలో ఏఎమ్మార్పీ డివిజన్ కార్యాలయం


గుర్రంపోడులోని ఏఎమ్మార్పీ డివిజన్ కార్యాలయం దుస్థితి ఇలా


శిథిలావస్థలో డివిజన్ కార్యాలయం

- విరిగిన కిటికీలు, తలుపులు
- ఊడిపడేలా సీలింగ్
- మరుగుదొడ్లు లేక మహిళా ఉద్యోగుల అవస్థలు
- పాముల భయంతో ఉద్యోగులు బిక్కుబిక్కు

గుర్రంపోడు : మండల కేంద్రంలోని ఏఎమ్మార్పీ కాలనీలోని డివిజన్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. 1984లో రేకులతో నిర్మించిన ఈ కార్యా లయంలో డివిజన్ 5 కార్యాలయంగా ఈఈతో పాటు 30 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తు న్నారు. పది మంది మహిళా ఉద్యోగులు ఉన్నా మరుగుదొడ్ల సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. అప్పట్లో నిర్మించిన మరుగుదొడ్లు శిథిల మైనాయి. గుర్రంపోడు, కనగల్, నల్లగొండ మండ ల్లాలోని లక్ష ఎకరాల ఆయకట్టు ఈ డివిజన్ కార్యా లయ పర్యవేక్షణలో ఉంటుంది. 18 ఎకరాల విస్తీ ర్ణంలో ఈ క్యాంపు కాలనీలో ఈ శాఖ నుంచి ఇచ్చిన స్థలంలో ఎంపీడీఓ, తహసీల్దార్, రైతు వేదిక పోలీసు స్టేషన్ లాంటి వివిధ ప్రభుత్వ కార్యాల యాల భవనాలు నిర్మితమైనా డివిజన్ కార్యా లయం మాత్రం పాత భవనంలోనే కొనసాగుతుం ది. కార్యాలయ నిర్వహణ నిధులు లేక ఎలాంటి మరమ్మతులు చేపట్టడం లేదు.

ప్రతిపాదనలు పంపించాం

డివిజన్ కార్యాలయ మరమ్మతులకు ఇటీవల రూ.14 లక్షలతో మరమ్మతులకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాం. కిటికీలు, తలుపులు కొత్తవి బిగించాల్సి ఉంది. శిథిలమైన రేకుల కప్పును అక్కడక్కడ మరమ్మతు చేయాల్సి ఉంది. టాయ్‌లెట్ల నిర్మాణం అత్యవసరంగా చేపట్టాల్సి ఉంది.

– ఈఈ ఆనందరావు

భయం,భయంగా..
కార్యాలయం చుట్టూ శిథిలమైన క్వార్టర్లు, కంప చెట్లు ఉండటంతో విరిగిన కిటికీల గుండా పాము లు చేరుతుండటంతో ఉద్యోగులు ఫైళ్లను తీయడా నికి బయపడుతున్నారు. ఎక్కడ పాములు, తేళ్లు ఉన్నాయోనని చూసుకుంటూ విధులు నిర్వహిస్తు న్నారు. క్యాంపు కాలనీ అంతటా రోడ్లు కంకర తేలి ఉండటంతో ఇదే క్యాంపు కాలనీలోని సబ్ డివిజన్, ఇతర కార్యాలయాలకు వెళ్లడానికి ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయంలో విధు లు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు మరుగు దొడ్లకుగాను కార్యాలయ ఉద్యోగులు తమ సొంత నిధులు సమకూర్చుకుని ప్రస్తుతానికి ఒక మరుగు దొడ్డి మరమ్మతు పనులు చేపడుతున్నారు.

త్రిపురారంలో ఆరుగురిపై కేసు

త్రిపురారం : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా త్రిపురారం పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో మద్యం సేవించి వాహనాలు నడుతు న్న ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా విధించడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్లు వాహ నాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

గుర్రంపోడు : మండలకేంద్రంలోని నాంపల్లి రోడ్డు లో బీఆర్‌ఎస్ పార్టీ నూతన కార్యాలయ భవనాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగులవంచ తిరుప తిరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు సత్తా చాటి పూర్వవై భవం తేవాలని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడంలో కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని అన్నారు.

బ్యూటీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ

రామగిరి(నల్లగొండ): శ్రీ సత్యసాయిబాబా జయం తి వేడుకల సందర్భంగా శ్రీ సత్యసాయి సేవా సమితి నల్లగొండ ఆధ్వర్యంలో పట్టణంలోని రాఘ వేంద్ర కాలనీలో గల శ్రీ సత్యసాయి మందిరంలో 45రోజులపాటు ఉచిత బ్యూటీషియన్ శిక్షణ బుధ వారం ప్రారంభమైంది. పట్టణంలోని 35వ వార్డు కౌన్సిలర్ ధనలక్ష్మివెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిక్షకులు సం ధ్య, జ్యోతి, శ్రీ సత్యసాయి సేవా సంస్థల నల్లగొం డ జిల్లా సేవాదళ్ ఇన్‌చార్జ్ డీవీ.రెడ్డి, జిల్లా మహిళా ఇన్‌చార్జ్ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.